# వీడ్కోలుకు వేళాయెరా



ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం, కలెక్టర్, మేయర్, కమిషనర్

హైదరాబాద్ వార్త





ఖైరతాబాద్ గణేశ్‌కు హారతి సమర్పిస్తున్న సిఎం రేవంత్

**నిమజ్జనానికి సర్వం సిద్ధం..నేడు ఒంటి గంటలోపు బడా గణేష్ నిమజ్జనం**

**ట్యాంక్‌బండ్ చుట్టూ 40 క్రేన్ల ఏర్పాట్లు**

**అర్ధరాత్రి 1గంటల వరకు మెట్రోరైల్ వేళలు పొడిగింపు**

**64 ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్..బారికేడ్లు ఏర్పాటు**

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధమైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిహెచ్ఎంసి, పోలీస్, ట్రాఫిక్ విభాగాలు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిహెచ్ఎంసి పరిధిలోని పలు చెరువుల్లో నిమజ్జనాలు కొనసాగుతుండగా..చివరిరోజు శనివారం హుస్సేన్‌సాగర్‌కి పెద్దఎత్తున తరలిరానున్నాయి. బాలాపూర్ వినాయకుడి నుంచి హుస్సేన్‌సాగర్ వరకు దాదాపు 21కిలోమీటర్లు శోభయాత్ర జరిగేలా ఏర్పాట్లు పూర్తిచేశారు. సామూహిక ఊరేగింపు, నిమజ్జనానికి 29 వేల మంది సిబ్బందితో పటిష్ట ఏర్పాట్లు చేశారు. నిమజ్జన ఘట్టం ఏమాత్రం ఆలస్యం కాకుండా గతం కంటే వీలైనంత త్వరగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది అదనపు చర్యలు తీసుకుంటున్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేశారు. రౌడీషీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల బైండోవర్, వారిపై నిఘా ఉంటుంది. ప్రతి ఏడాది ఈ కార్యక్రమం మరుసటి రోజు మధ్యాహ్నం వరకు సాగుతోంది. దీంతో ఈ ఏడాది మండవ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సహకారంతో శనివారం అర్ధరాత్రి లేదా ఆదివారం తెల్లవారుజాము లోపు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఖైరతాబాద్ మహా గణేషుడి నిమజ్జనం ఉరేగింపు ఉదయం 6 గంటలకే ప్రారంభమై.. మధ్యాహ్నం 1.30 గంటల లోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. బహుబలి క్రేన్ పాయింట్-4 వద్ద ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం జరగనుంది. విగ్రహాల తరలింపునకు వాహనాలు లభించని వారికి పోలీసులే ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాలతో పాటు పెద్ద ఎత్తున హ్యాండ్ హెల్ట్ కెమెరాల్నీ వాడి ప్రతి ఘట్టాన్నీ చిత్రీకరించనున్నారు. బందోబస్తు కోసం నగర పోలీసులతో పాటు కేంద్రం, రాష్ట్ర సాయుధ బలగాలనూ మోహరిస్తున్నారు. విధుల్లో ఉండే సిబ్బందికి షిఫ్ట్ విధానం అమలు చేస్తూ వారికి అవసరమైన ఆహారం, మంచినీళ్లు అందిస్తున్నారు. పోలీసు అధికారులు ఇతర విభాగాలతో పాటు శాంతి, మైత్రి సంఘాలతో సమన్వయం కలిగి ఉండి పనిచేస్తున్నారు. ఇప్పటికే నగర పోలీస్‌కమిషనర్. జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్లు ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్‌నిమజ్జనానికి వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో 36 క్రేన్‌లను ఏర్పాటు చేశామని 15వేలమంది సిబ్బంది మూడుషిఫ్టుల్లో భక్తులకు సేవలందిస్తారని తెలిపారు ముఖ్యంగా శానిటేషన్, ఇంజనీరింగ్, యుబిడి, యుసిడి విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. నగరవ్యాప్తంగా నిమజ్జనానికి 10కంట్రోల్‌రూంలు, కమాండ్ కంట్రోల్ రూంలో అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారులు మూడు షిఫ్టుల్లో పనిచేయనున్నట్లు తెలిపారు. మరుసటిరోజు మరో 500మంది సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగర వ్యాప్తంగా 73 ప్రాంతాల్లో వినాయక పాండ్స్, పెద్దచెరువుల్లో నిమజ్జన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే నిమజ్జనానికి వచ్చేటప్పుడు కలర్‌పేపర్లు వేదజల్లడం వల్ల వాటిని శుభ్రం చేయడానికి శానిటేషన్ సిబ్బందికి ఇబ్బంది తలెత్తుతున్నందున భక్తులు అలాంటి కలర్ పేపరులన వెదజల్లకుండా శానిటేషన్ సిబ్బందికి సహకరించాలన్నారు. అలాగే 29వేలమంది పోలీస్ సిబ్బంది నిమజ్జన వేడుకలకు సేవలందించనున్నారు.

**64 చోట్ల ట్రాఫిక్ మళ్లింపు..**

మొత్తం నగరంలో 64 చోట్ల ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉంటాయని పోలీసులు వెల్లడించారు. ట్యాంక్‌బండ్ సమీపంలో 8 చోట్ల పార్కింగ్ సదుపాయం కల్పించామన్నారు. ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 8 గంటల వరకు ఈఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. బాలాపూర్ నుంచి గుర్రం చెరువు ట్యాంక్‌పై కట్టమైసమ్మ ఆలయం దగ్గర గణేష్ విగ్రహ ఊరేగింపు హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోకి ప్రవేశిస్తుందని కమీషనర్ తెలిపారు. కాబట్టి కేశవగిరి, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్, ఎంబీఎస్ఆర్ ఎక్స్‌రోడ్డు మీదుగా మొహంజామార్కెట్, అబిడ్స్ ఎక్స్‌రోడు, బషీర్‌భాగ్, లిబర్టీ ఎక్స్‌రోడ్డు, ఎన్టీఆర్‌మార్గ్, పీవీఎన్ఆర్‌మార్గ్‌లో అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్ళాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. మిగతా 3లో



గణేశ్ నిమజ్జనం సందర్భంగా సచివాలయం, ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో వెలుగుజిలుగులు



# మీనమేషాలు



(మెహిదీపట్నం-ప్రభాతవార్త)

రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం చతికిల పడుతోంది. చేప పిల్లల కొనుగోలుకు అయ్యే ఖర్చు అం తా ప్రభుత్వమే భరించి మత్స్యకారులకు ఆర్థిక వెసులు బాటు కల్పించాలన్న సంకల్పంతో ప్రవేశ పెట్టిన ఈ పథకం నిర్వహణ సర్కారుకు గుండిబండగా మారింది. పిల్లల పంపిణీకి సంబంధించి అంచనాలను ఘనంగా రూపొందించినా లక్ష్యం నెరవేర్చటంలో విఫలమ వుతోంది. గత ఏడాది రూ.90 కోట్ల అంచనా వ్య యంతో రాష్ట్రవ్యాప్తంగా 29,434 చెరువుల్లో సుమారు 90 కోట్ల చేపపిల్లలను వదలాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ..30 కోట్ల పిల్లలను మాత్ర మే పంపిణీ చేసింది. ఈ ఏడాది 90 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను పంపిణీ చేయాలని నిర్ణయించిన మత్స్య శాఖ అధికారులకు టెండర్ల నిర్వహణ సవాల్‌గా మారుతోంది. సాధారణంగా జూన్ మొదటి వారం నాటికి చేప పిల్లల పంపిణీకి సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తిచేయాలి. కానీ, గత రెండేళ్లుగా చేపపిల్లల సరఫరాకు సంబంధించి బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో మూడు సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందు కురాలేదు. ఆలస్యంగా మేల్కొన్న మత్స్యశాఖ అధి కారులు పుణ్యకాలం గడిచాక కాంట్రాక్టర్లను ఒప్పిం చి..ఈనెల 9న మరోసారి టెండరు నిర్వహణకు సమాయత్త మవుతున్నారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు నిండినా.. చేప పిల్లల పంపి ణీ సకాలంలో జరగకపోవడంతో చెపల దిగుబడిపైనా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. యేటా మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి యోజన (పిఎంఎంఎస్‌వై) పథకం ద్వారా 40 శాతం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్.ఎస్.పి పథ కం ద్వారా 60 శాతం నిధులను విడుదల చేసు న్నాయి. దీంతో మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీ అందుతుంది. అయితే ఈ సబ్సిడీ నిధులు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం విడుదల చేయలేదని చేప పిల్లల ఉత్పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేప పిల్లల పంపిణీలో తెలంగాణకు జాతీయ స్థాయిలో అవార్డు వచ్చినా..వాటిని పంపిణీ చేసిన మత్స్యకారుల బతుకుల్లో మాత్రం వెలుగు కనిపించటంలేదని వాపోతున్నారు.

బకాయి బిల్లుల కోసం హైకోర్టును ఆశ్రయించినా ప్ర యోజనం లేకపోవడంతో ఆందోళన బాట పట్టాల్సి వస్తోందని పేర్కొం టున్నారు.

**2023-24లో రూ.75 కోట్లు పెండింగ్**

2023-24 ఆర్థిక సంవత్సరంలో మత్స్య శాఖ ద్వారా 23 వేల 316 చెరువులలో చేప పిల్లలను పంపిణీ చేసేందుకు రూ.75 కోట్ల వ్యయంతో అప్పట్లో టెండరు నిర్వహించింది. ఈ టెండరు ప్రక్రియలో తెలంగాణ నుంచి 57, ఆంధ్రప్రదేశ్ నుంచి 23 మంది చేప పిల్లల పంపిణీ రైతులు పాల్గొన్నారు. తీరా చేప పిల్లలను పంపిణీ చేసిన తర్వాత బిల్లులను చెల్లించకపోవడంతో 70 మంది చేప పిల్లల ఉత్పత్తి రైతులు హైకోర్టును ఆశ్రయించారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది.

**గత ఏడాదీ అంతే..**

2024-25 ఆర్థిక సంవత్సరంలో మత్స్య శాఖ ద్వారా 17 వేల చెరువులలో చేప పిల్లలను పంపిణీ చేసేందుకు గాను రూ.34 కోట్ల వ్యయంతో టెండర్ నిర్వహించింది. దీనికి సంబంధించి రూ.34 కోట్ల నిధులు నేటికీ విడుదల కాలేదు.

**చతికిలపడుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ**

**మత్స్యకారుల సబ్సిడీ ఆశలపై నీళ్లు**

**లక్ష్య సాధనలోనూ మత్స్యశాఖ విఫలం**

**గత ఏడాది 90 కోట్ల పిల్లలకు**

**30 కోట్ల పిల్లలను మాత్రమే పంపిణీ**

**రెండేళ్లుగా బిల్లుల చెల్లింపునకు బ్రేక్**

**రూ.109 కోట్ల బకాయిలు**

**ప్రభుత్వం ఉదాసీనత వీడాలని**

**మత్స్యకార సంఘాలు ఆగ్రహం**

**స్పందించకపోతే ఆందోళన**

**బాటచేపడతామని హెచ్చరిక**

**సర్కారు మాటలు నమ్మి రోడ్డున పడ్డాం**



ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ఎఫ్‌డిబి, ఐఎఫ్‌డిఎస్ పథకాలకు ఆకర్షితులమై చేపల ఉత్పత్తి కోసం రెండు పంటలు పండించే భూ ములను చెరువులుగా మార్చుకున్నాం. గత రెండు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించక పోవడంతో జీవనోపాధి పోయి రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండిం గ్‌లో ఉన్న రూ.109 కోట్ల బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వం స్పందికచకపోతే ఆందోళన బాట చేపడతాం.

**- గుర్రాల మల్లేశం, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**న్యాయం చేస్తాం**



చేప పిల్లల పంపిణీ దారుల బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. ప్రభుత్వం ఈ పథకం నిర్వహణ పట్ల చిత్త శుద్ధితో ఉంది. రూ.109 కోట్ల నిధులను త్వరలోనే విడు దల చేస్తుంది. ఆందోళన చెం దాల్సిన అవసరం లేదు.

**- మెట్టు సాయి కుమార్ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్**



రామ్‌నగర్‌లో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హర్యానా రాష్ట్ర పూర్వ గవర్నర్ బండారుదత్తాత్రేయ

## ఆధునిక సమాజానికి అసలైన గురువు సర్వేపల్లి

**-హర్యానా పూర్వ గవర్నర్ బండారు దతాత్రేయ**

**చిక్కడపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** రాజనీతి కోవిదుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దతాత్రేయ అన్నారు. శుక్రవారం రామ్‌నగర్‌లో బండారు దత్తాత్రేయ నివాసంలో భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి అభినందించారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాష్ట్రపతిగా దేశసేవ చేసిన భారత రత్నం అని, విద్యావేత్తగా, తత్వవేత్తగా విజయవంతమైన ప్రయాణాన్ని సాగించి ఘనచరిత్ర పుటల్లో నిలిచిన రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవ ఎనలేనిదన్నారు. ఆధునిక సమాజానికి ఎలాంటి గురువు అవసరమో, గురువు ఎలా ఉండాలో ఆయన స్వీయచరిత్ర తెలుపుతుందన్నారు.

# నిరంతర నిఘా



**నగర వ్యాప్తంగా సిసి, వీడియో కెమెరాల పర్యవేక్షణ**

**నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు**

**గతానికి భిన్నంగా ఏర్పాట్లు చేస్తున్న పోలీసులు**

**29 వేలమందితో పటిష్ట బందోబస్తు**

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శనివారం, ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని పలు ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలు హుసేన్ సాగర్ వైపు రానుండడంతో నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయబోతున్నారు. సిటీలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి సహకరించాలని సిటీ సీపీ ఇప్పటికే పలు మార్లు విజ్ఞప్తులు చేశారు. బాలాపూర్ నుంచి గుర్రం చెరువు ట్యాంక్‌పై కట్టమైసమ్మ ఆలయం దగ్గర గణేష్ విగ్రహ ఊరేగింపు హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోకి ప్రవేశిస్తుందని కమిషనర్ తెలిపారు. కాబట్టి కేశవగిరి, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్, ఎంబీఎస్ఆర్ ఎక్స్‌రోడ్డు మీదుగా మొహంజామార్కెట్, అబిడ్స్ ఎక్స్‌రోడు, బషీర్‌భాగ్, లిబర్టీ ఎక్స్‌రోడ్డు, ఎన్టీఆర్‌మార్గ్, పీవీఎన్ఆర్‌మార్గ్‌లో అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్ళాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే సికింద్రాబాద్ వైపునుంచి వచ్చే వినాయక విగ్రహ ఊరేగింపులు సంగీత్, ప్యాట్నీ, ప్యారడైజ్, ఎంజీరోడ్డు, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్డుకు వెళ్ళనున్నాయి. ఇక చిలకలగూడ కూడలి నుంచి వచ్చే విగ్రహాలు గాంధీ ఆసుపత్రి, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ ఫ్లైఓవర్, వైజంక్షన్, హిమాయత్‌నగర్ నుంచి లిబర్టీ వైపు వెళతాయని పోలీసులు సూచించారు. దీంతో పాటు ఉప్పల్ నుంచి వచ్చే గణేష్ ఊరేగింపులు రామతపూర్, శ్రీరమణ జంక్షన్, చే నంబర్, తిలక్‌నగర్, ఓయూ, విద్యానగర్ జంక్షన్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పుర జంక్షన్ మీదుగా వెళ్ళాలి. ఈ ఊరేగింపులు నారాయణగూడ వైఎంసీఏ జంక్షన్‌కు చేరుకుని ఆర్టీసీక్రాస్ రోడ్డునుంచి వచ్చే ఊరేగింపుతో కలవనుంది. మిగతా 3లో



హైదరాబాద్ పోలీసు విభాగంలో మహిళా అశ్విక దళం ప్రారంభం సందర్భంగా మహిళా పోలీసులతో కొత్వాల్ ఆనంద్

## హైదరాబాద్ పోలీసు విభాగంలో మహిళా అశ్విక దళం

**రెండు నెలల పాటు కఠోర శిక్షణ - నేటి గణేశ్ బందోబస్తులో సేవలకు శ్రీకారం**

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలో మహిళలకు మరో గౌరవం దక్కింది. పురుష పోలీసుతో సమానంగా అ న్ని రంగాలలో దూసుకుపోతున్న మహిళా పోలీసులు అశ్విక విభాగంలో ప్రత్యేక స్థానం పొందారు. సిటీ సాయుధ బలగంలో ఇప్పటి వరకు పురుష అశ్విక విభాగం మాత్రమే వుండగా మహిళా అశ్విక విభాగం కూడా ఇకముందు సేవలందించనుంది. ఈ విభాగాన్ని సిటీ కొత్వాల్ ఆనంద్ శుక్రవారం నాడు గోషామహల్‌లోని సిటీ మౌంటెడ్ పోలీసు విభాగంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ పోలీసు విభాగంలో మహిళా అశ్విక విభాగం ఏర్పాటవడం తలమానికమని అన్నారు. మహిళా అశ్విక విభాగం సిబ్బంది పురుష పోలీసులకు ధీటుగా విధులు నిర్వహించ నున్నారని ఆయన తెలిపారు. శనివారం నాడు జరిగే గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా మహిళా అశ్విక దళ విభాగం బందోబస్తులో పాల్గొంటుందని ఆనంద్ తెలిపారు. మహిళా అశ్విక దళంలో ఎంపికైన సిటీ సాయుధ బలగంలోని మౌంటెడ్ పోలీసు విభాగంలో మహిళా కానిస్టేబుళ్లు రెండు నెలల పాటు కఠోర శిక్షణను తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో వీరంతా అనేక అంశాలపై తర్ఫీదును పొందారని కమిషనర్ తెలిపారు. గణేష్ బందోబస్తు మాత్రమే కాకుండా విఐపిల బందోబస్తు సాధారణ గస్తీలకు కూడా మహిళా అశ్విక దళ సిబ్బంది తమ సేవలను అందిస్తారని ఆ యన తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజ వేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నామని కమిషనర్ చెప్పారు. మహిళా అశ్విక దళంతో పాటు సిటీ పోలీసు జాగిలాల విభాగం నూతన వింగ్‌ను కూడా కమిషనర్ ప్రారంభించారు. మొయినాబాద్‌లోని పోలీసు జాగిలాల శిక్షణా సంస్థలో ఈ జాగిలాలు శిక్షణ పొందాయని ఈ సందర్భంగా ఆనంద్ తెలిపారు. పోలీసు విభాగంలో జాగిలాల విధులు కీలకంగా వుంటాయని ఆయన తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు సహా నేరగాళ్ల పట్టివేత వంటి అనేక అంశాలలో పోలీసులకు జాగిలాలు సహకరిస్తాయని ఆయన తెలిపారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో చాలా వరకు స్థలం ఉస్మానియా ఆసుపత్రి కోసం సర్కారు తీసుకున్నందున మిగిలిన 11.5 ఎకరాలలో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగం డిసిపి రక్షిత మూర్తితో పాటు దక్షిణ పశ్చిమ మండల డిసిపి చంద్రమోహ న్, దక్షిణ, తూర్పు మండల డిసిపి ధార కవిత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష సంస్కృతికి మండలి ప్రతీక

**మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి**

**చిక్కడపల్లి సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష సంస్కృతికి ప్రతీక అని పలువురు ప్రముఖులు కీర్తించారు. ఆయన నిర్మలమైన ప్రజా సేవకుడు భాషా ప్రేమికుడు అని అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, కమలాకర లలిత కళాభారతి, నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతి కమలాకర్ సంయుక్త ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణ రావు శతజయంతి సందర్భంగా ప్రముఖ నాటక రచయిత డాక్టర్ డి.విజయభాస్కర్ కు మండలి స్మారక పురస్కారం, లండన్‌లో తొలి భారతీయ డిప్యూటీ మేయర్ ఉదయ్ ఆరేటి లకు పురస్కారాల ప్రదానోత్సవ సభ ధర్మప్రచారకులు ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగింది. విశిష్ట అతిథిగా ఏపి ఎమ్మెల్యే అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హాజరై మాట్లాడారు. మిగతా 3లో



పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఏపి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు



సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య

## సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించాలి

**కొంపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్న మనువు ఆంక్షలను పటాపంచలు చేసి దళిత బహుజన వర్గాలతో పాటూ ఈ దేశంలోని మహిళలకు విద్య నందించిన మహాత్ములు మహాత్మజ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలేలు అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య పేర్కొన్నారు. శుక్రవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస నగర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె. రాజేష్‌లతో కలిసి చెన్నయ్య మహాత్మ జ్యోతిబా పూ లే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను అనాటి మనువాదులనుంచి ఎదుర్కొంటూ స్త్రీల కోసం, బాలికల కోసం పాఠశాలలను ఏర్పాటు చేయటంతో పాటు వారిని విద్యావంతులుగా చేసి వారిలో చైతన్యం నింపిన మాహానీయులు అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సతీష్, రాధా బాయి, రాజు గబ్బర్, సందీప్ సునీల్, సుదీర్, సురేబాన్, దీపక్, మారుతి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ

## పింఛను పెంచకపోతే తిరుగుబాటు

**హైదరాబాద్ :** వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ రూ. 2000 నుండి 4000 వరకు, వికలాంగులకు పెన్షన్ రూ. 4000 నుండి 6000 వరకు పెంచాలని, నూతన చేయూత పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్, సిహెచ్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 8న జిల్లా కలెక్టరే ట్ ముట్టడి సన్నాక సమావేశం శుక్రవారం జరగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు గండి కృష్ణ మాదిగ. ముషీరాబాద్ డివిజన్ శాస్త్రినగర్ కమిటీ హాల్ వద్ద విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చేయూత పెన్షన్ రూ.2000 నుంచి 4000 వరకు వికలాంగులకు రూ.4000 నుండి 6000 వరకు పెంచుతానని చెప్పి నేటికి 21 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు చేయూత ఆసరా పెన్షన్ పెంచకపోవడం. 45 లక్షల చేయూత ఆసరా పెన్షన్ దారులు రేవంత్ రెడ్డి సర్కార్ పై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నూతన పెన్షన్ మంజూరు కానీ అర్హులైన వారు అధిక సంఖ్యలో కలెక్టరేట్ ముట్టడి ఆందోళనకు తరలివచ్చి చేయూత పెన్షన్ దారుల హక్కులను సాధించుకుందాం అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలుక ఎల్లయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు.లక్ష ్యం గల్లా నర్సింగరావు మాదిగ, డివిజన్ నాయకులు. బోట్ల మధు మాదిగ, డివిజన్ ఇంచార్జ్.పాల్గొన్నవారు.

## '8న పుస్తకం కోసం నడుద్దాం రండి'

**చిక్కడపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా 8న పుస్తకం కోసం నడుద్దాం రండి పేరుతో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు గ్రంథాలయ ఉద్యమ కమిటీ ప్రతినిధులు సి.ప్రసాద్, బండారు విజయ, కాసుల రవికుమార్, మంచికంటి వివరించారు. సోమవారం ఉదయం 10 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్ నుండి అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం భవనం వరకు పుస్తకం కోసం నడుద్దాం రండి కార్యక్రమం జరుగుతుందని, రెండు తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలలో పుస్తకం కోసం నడక కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఆయా రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాలలో వాక్ ఫర్ బుక్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.

## జిఎస్‌టి వసూళ్లు తిరిగి ప్రజలకు చెల్లించాలి
### సిపిఐ నేత వి.ఎస్.బోస్ డిమాండ్

**సైఫాబాద్, సెప్టెబరు 5 ప్రభాతవార్త:** జిఎస్‌టి విధానంలో అవగాహన లేని ప్రధాని నరేంద్రమోదీ ప్రజల నుంచి దోచుకున్న డబ్బును తిరిగి వారికే పంచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల సూచనలను లెక్కచేయకుండా ఒకే దేశం, ఒకే పన్ను నినాదంతో కనీస జీఎస్టీ 18 శాతం నుంచి 28 శాతం వరకు వివిధ వస్తువులపై విధించి ప్రజలపై భరించలేని భారాన్ని మోపారని ఆరోపించారు. జీఎస్టీ అమలుతో ప్రజలపై మోయలేనంత భారం పడిందని, నాటి నుంచి ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీతో సహా జీఎస్టీ విధానాన్ని కూలంకుశంగా పరిశీలించాలని, ప్రజలపై భారం లేకుండా చూడాలని అనేక ఆందోళనలు, సూచనలు, సలహాలు ఇచ్చారని వాటిని లెక్కచేయకుండా మోదీ తన ఇష్టారీతిలో 4 సార్లు జీఎస్టీలో మార్పులు చేయడం ఘోరమైన తప్పిదమన్నారు. 9 సంత్సరాల్లో ప్రజలపై అధిక మొత్తంలో జీఎస్టీని విధించడం క్షమించరాని మోసపూరిత చర్యగా తీసుకోవాలని, మోదీకి దేశ ప్రజలపై ఏమాత్రం అభిమానం, వారి కష్టాలపై సానుభూతి ఉంటే వసూలు చేసిన జీఎస్టీ డబ్బును ప్రతి కుటుంబానికి 20 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.



అభినందిస్తున్న ఏఐసిసి ఇంచార్జ్ విశ్వనాథ్ పెరుమాళ్లు

## వైభవంగా సామూహిక సీమంతాలు

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** వైభవంగా సామూహిక సీమంతాలు నవ యువ నిర్మాణ్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహమ్మూద్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాత్ పెరుమాళ్ల, ఎమ్మెల్యే బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, యువ నిర్మాణ్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత పి.నవీన్ సాంస్కృతిక మండల చైర్మన్ గద్దర్ వెన్నెల, మైనారిటీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ చైర్మన్ షహీమ్ కురేషి, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి ఊరటతో హర్షాతిరేకం
## పలుచోట్ల మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



గాంధీనగర్‌లో ప్రధానీ మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న ఒబిసి మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్



నార్సింగి చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఒబిసి మోర్చా, బిజెపి నాయకులు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** జిఎస్‌టి పన్నుపై భారీ మినహాయింపు ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ చౌరస్తా వద్ద శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు. నరేంద్ర మోడీ ఆనవాయితీగా ప్రతి దీపావళికి ముందుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా దేశ ప్రజలకు అందించే సంక్షేమ కానుకగా ఈ సారి జిఎస్‌టి పన్నుపై భారీమినహాయింపుతో సామాన్యులకు ఊరట లభించినట్లయిందన్నారు. రోజు అవసరం అయ్యే నిత్యావసరాల వస్తువులు 18 నుండి 5 శాతం,చికిత్స మెడికల్ ఉత్పత్తులపై 18, 12శాతం నుండి 5 శాతం, విద్యాభ్యాసం కోసం ఉపయోగించే సామాగ్రి పై పూర్తి స్థాయి మినహాయింపు, వ్యవసాయ ఉత్పత్తులు, ట్రాక్టర్లు, రైతు ఉపయోగించే ఆధునిక వ్యవసాయ పరికరాలు 18,12 శాతం నుండి 5 శాతం, మోటార్ వెహికల్ కొనుగోలు, పెట్రోల్, డిసిల్, సిఎన్‌జి, ఎల్‌పిజీ గ్యాస్ పై 28 శాతం నుండి 18 శాతానికి, ఎయిర్ కూలర్, టెలివిజన్, మోనిటర్, ప్రొజెక్టర్, వాషింగ్ మెషిన్ లపై 28 శాతం నుండి 18 శాతానికి జిఎస్టీ పన్ను చెల్లింపు మినహాయింపు ప్రకటించిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్,అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్,సురేష్ రాజు,శివ కుమార్,సురేష్ ముదిరాజ్,ఆనంద్ రావు, సాయి కుమార్ బాల కుమార్, సత్యేంధర్,రఘు, నీరజ్,సంయుక్త రాణి తదితరులు పాల్గొన్నారు.

**నార్సింగ్‌లో..**

**నార్సింగి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** దేశంలోని కోట్లాది మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగేలా ప్రధానమంత్రి నరేంద్రమోడీ జీఎస్‌టీని తగ్గించడం సంతోషంగా ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నార్సింగి చౌరస్తాలో బిజెపి అధ్యక్షులు మెండె నాగేష్ యాదవ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అంజన్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగే అనేక సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్ర సర్కారు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశం, దేశ ప్రజల హితం కోసం గత దశాబ్ద కాలంగా అనేక సంస్కరణలను ప్రధాని మోడీ చేశారన్నారు. ప్రస్తుతం ప్రపంచం అంతా మన భారతదేశ సత్తాకు తలవంచుతున్నాయన్నారు. ప్రపంచ పెద్దన్న అమెరికా ఆంక్షలను ధైర్యంగా ఎదుర్కొంటు, మనదేశ అన్నదాతలకు మేలు చేస్తున్నారన్నారు. దేశ హితం కోసం ఎక్కడా తల వంచకుండా, మేలైన దౌత్యనీతిని నెరపుతూ ప్రపంచంలోని అన్ని దేశాల మద్దతును కూడగట్టడంలో ప్రధాని మోడీ చూపుతున్న తెగువ అమోఘమని, ఈ తరుణంలో దేశ ప్రజలంతా ఆయనకు అండగా నిలువాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, చిక్కిరి బిక్షపతి యాదవ్, శివరాజ్, కిరణ్, రాజేందర్, వెంకటేష్, జైపాల్‌రెడ్డి, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేటలో**

**బేగంపేట సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** పేద, మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేసేలా జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన మోదీ చిత్ర పటానికి ఓబీసీ మోర్చా,బీజేపీ నేతలు శుక్రవారం పాలాభిషేకం చేసారు. రాంగోపాల్‌పేట బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సందీప్‌వర్మ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు నిత్యం ఉపయోగించే అవసరమైన వస్తువులపై గతంలో ఉన్న జీఎస్టీని తగ్గించిన మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా తెలంగాణా స్టేట్ వైస్ ప్రెశిడెంట్ చీరె సత్యనారాయణ, డివిజన్ నాయకులు ఎస్.మనోహర్, లక్ష్మీనారాయణ, కొలరియా,ఆకుల ప్రతాప్,నరేష్,శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌పాల్, మనోజ్ ఉపాధ్యాయ, శ్రీధర్, శ్రీనివాస్‌యాదవ్, ప్రవీణ్, కంటోన్మెంట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

**నల్లకుంట డివిజన్ ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో**

**హైదరాబాద్ సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధికి, పాటుపడుతున్న, ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పంచరత్న పథకంలో భాగంగా, జీఎస్టీ 18 గా ఉన్న జీఎస్టీని 5 తగ్గింపు నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతార్ధంగా, నల్లకుంట డివిజన్ ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో, ఆయన చిత్రపటానికి, స్థానిక కార్యకర్తలు నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత గారితో కలిసి, ఘనంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత గారు, డివిజన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ జోషి, సిటీ వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ రాజు, సీనియర్ నాయకులు మధుసూదన్ యాదవ్, శ్రవణ్ కుమార్, నల్లకుంట డివిజన్ జనరల్ సెక్రెటరీ కిషోర్ కుమార్, లక్ష ్మణ్ కుమార్ ,మధుసూదన్, శివ కుమార్, కప్పల శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటికి మాట్లాడటానికి ఫోన్ అడిగాడని యువకుడిపై దాడి
### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** సెల్‌ఫోన్ అడిగిన యువకుడిపై కొందరు మూకుమ్మడిగా చేసిన దాడితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ గౌరీశంకర్ కాలనీలో నివసిస్తూ ఈవెంట్స్ బాయ్‌గా పనిచేసే శ్రీధర్(30) గురువారం ఉదయం తన స్నేహితుడిని వదిలేసి ఇంటికి వెళ్తున్నాడు. అతని సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసేందుకు బంజారాహిల్స్ రోడ్ నంబరు 14లోని ఆశ ఆసుపత్రి వద్ద ఉన్న వాచ్‌మెన్‌ను సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందిగా కోరాడు. ఈ క్రమంలోనే వాచ్‌మెన్‌తోపాటు మరికొందరు కలిసి శ్రీధర్‌ను సెల్లార్‌లోకి తీసుకెళ్లి తీవ్రంగా దాడి చేశారు. ఇది గమనించిన కొందరు శ్రీధర్‌ను గుర్తించి అతని భార్యకు సమాచారం అందించడంతో ఆమె అక్కడికి వచ్చి భర్తను తీసుకెళ్లింది. ఇంటికి వెళ్లిన భర్తకు బట్టలు మార్చి ఆసుపత్రిలో చేర్చింది. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీధర్ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. వాచ్‌మెన్ అతని కుటుంబ సభ్యుల దాడి కారణంగానే తన కుమారుడు మృతి చెందాడంటూ మృతుడి తండ్రి గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### అర్ధరాత్రి హంగామా చేస్తున్నందుకు..
## బేబిలాన్ పబ్ మేనేజర్‌పై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి సంగీత శబ్దాలు చేస్తూ న్యూసెన్స్‌కు పాల్పడిన బేబిలాన్ పబ్ మేనేజర్‌తోపాటు డీజే పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10/31లో ఉన్న బేబిలాన్ పబ్‌లో గురువారం రాత్రి విపరీతమైన శబ్దాలు బయటకు వస్తున్నాయి. అదే సమయంలో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ గూడిపాటి రాజా ఈ విషయాన్ని గమనించారు. విపరీతమైన శబ్ధాల కారణంగా సమీప నివాసితులకు ఇబ్బంది . కలుగుతున్నట్లు గుర్తించాడు. దీనికితోడు కొందరు పాదాచారులు సైతం పోలీసులకు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ రాజా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పబ్ మేనేజర్ ఆసిఫ్, డీజే ఆపరేటర్ జశ్వంత్‌లపై సీపీ చట్టంతోపాటు 223, 292 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవుడి వద్దకు వెళుతున్నానని మెసేజ్ పెట్టి అదృశ్యం
### భర్త ఆచూకీ కోసం భార్య పోలీసులకు ఫిర్యాదు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఐ యామ్ గో టు గాడ్(నేను దేవుడి వద్దకు వెళ్తున్నా) అంటూ ఒక వ్యక్తి తన వాట్సాప్‌లో స్టేటస్ పెట్టి అదృశ్యమైన సంఘటన ఫిల్మ్‌నగరన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్‌నగర్ ఛత్రపతి శివాజీ నగర్‌కు చెందిన డ్రైవర్ సంబోడు నరేష్(34)కు తన భార్య లలితతో చిన్నపాటి గొడవ జరిగింది. దీంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. ఈ విషయాన్ని గుర్తించిన భార్య అతనికి ఫోన్, మెసేజ్ చేసినా స్పందించలేదు. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో వాట్సాప్ స్టేటస్‌లో ఐ యామ్ గో టు గాడ్ అంటూ స్టేటస్ పెట్టినట్లు భార్య గుర్తించింది. ఈ మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులకు లలిత ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### భార్య పోరు భరించలేక విడాకులు..
## రెండో పెళ్లి చేసుకున్నా గొడవలు తగ్గలేదని ఆత్మహత్య

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మొదటి భార్యతో తరుచూ గొడవల నేపథ్యంలో విడాకులు తీసుకుని రెండో పెళ్లి చేసుకున్నాడు.. రెండో భార్యతోనూ చిన్నపాటి గొడవలు చోటుచేసుకోవటంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట సీతానగర్‌లో నివసించే రమేష్(38) ఫుడ్ బిజినెస్ నిర్వహిస్తున్నాడు. అతనికి 2007లో రేణుకతో వివాహమవ్వగా కుమార్తె(17), కుమారుడు(15) ఉన్నారు. భార్యభర్తల మధ్య తరుచూ గొడవల నేపథ్యంలో ఇద్దరు 2011లో విడాకులు తీసుకున్నారు. 2012లో సుప్రియ అనే మరో మహిళను రమేష్ వివాహం చేసుకున్నాడు. ఇద్దరి మధ్య అప్పుడప్పుడు చిన్నపాటి గొడవలు జరిగేవి. కాగా మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో రమేష్ బంధువులు అతని తల్లి మంగమ్మకు ఫోన్ చేసి రమేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కాగా ఆసుపత్రిలో రమేష్‌ను పరిశీలించిన వైద్యులు అప్పటికే అతను మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మానవతా వాధి మదర్ థెరిస్సా: నందికంటి రవి

**అడ్డగుట్ట,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సమాజంలో గొప్ప మానవతా వాధి మదర్ థెరిస్సా అని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నందికంటి రవి తెలిపారు. మదర్ థెరిస్సా 28వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం సికింద్రాబాద్‌లోని మదర్ థెరిస్సా కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు సంతోష్ యాదవ్, శ్రీనాథ్, ఆర్.డి. నాగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## థెరిస్సా ఆశయాలు స్ఫూర్తిదాయకం

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మానవసేవయే మాదవ సేవగా భావించి తన జీవితాన్ని చివరి వరకు అనాథల సేవలకు అకింతం చేసిన మహోన్నత మహిళ మదర్ థెరీసా అని ఆరోగ్యనగర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు మారినేని సలస్టినమ్మ అన్నారు. శుక్రవారం సెయింట్ మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ ఆరోగ్యనగర్‌లో మదర్ థెరిసా విగ్రహానికి ఆమెతో పాటు బస్తీ అధ్యక్షులు మారిని విజయ్ చిరణ్‌జిత్‌లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుగోస్లేవియా దేశంలో సామన్య రైతు కుటుంబంలో 1910 ఆగస్టు 26న మదర్ థెరిస్సా జన్మించారని దిక్కుమొక్కులేని దీన జనులకు సాయం పడాలనే తపనతో పలు కార్యక్రమాలు చేపట్టింది. 1928లో ఐర్లాండ్‌లోని లోరెటో కాన్వెంట్ మఠంలో చేరి శిక్షణ పొందింది. 1929లో ఆగ్నస్ డార్జిలింగ్ ప్రాంతంలో ప్రత్యేకంగా మఠకన్య శిక్షణ పొంది. 1931 దీక్ష స్వీకరించింది. 1937లో ఆగ్నస్ మదర్‌థెరిస్సాగా మారిపోయింది. తన సేవాకార్యక్రమాలను విస్తరించేందుకు మిషనరీ ఆఫ్ చారిటీ సంస్థను ప్రారంభించంది. ఆమె చేస్తున్న కార్యక్రమాలను భారత దేశమంతా గుర్తించింది. 1952లో వృద్ధుల కోసం నిర్మల్ హృదయ్, ఆనాథల కోసం శిశుసదన్‌ను ఏర్పాటు చేశారు. కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం శాంతినగరం పేరుతో ఆశ్రమాన్ని నిర్మించారు. భారత దేశం పద్మశ్రీ నెహ్రూ అవార్డును, భారత రత్న నోబుల్ శాంతి బహుమతి పలు అవార్డులతో సత్కరించింది. 1980 ఆగస్టు 27న మదర్ థెరిస్సా తపాలా బిల్లను విడుదల చేసింది. అంతేకాక 1996 నవంబర్ 16న అమెరికా తమ దేశ గౌరవ పౌరసత్వాన్ని ఇచ్చింది. 1997 సెప్టెంబర్ 5న మదర్ థెరిస్సా తుదిశ్వాస విడిచారని పేర్కొన్నారు.

## పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాం : సిపి

**చార్మినార్,సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** శ్రీ గణేష్ నిమజ్జనం ఊరేగింపు,మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శుక్రవారం పాతబస్తీలోని పలు ప్రాంతాలలో డిజి, పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఐకమత్యంతో ఉత్సవా లను జరుపుకుంటున్నారని తెలిపారు. నిమజ్జనం ఊరేగింపును పురస్కరించుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఆయన తెలియజేశారు. యాకుత్‌పుర, శాలిబండ, చార్మినార్, మూసాబౌలి, కిల్వత్, సిటీ కళాశాల చౌరస్తా ప్రాంతాలలో నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి స్నేహా మెహ్రా, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీకి ఉత్తరాఖండ్ టీం అభినందన

**కంటోన్మెంట్, సెప్టెంబరు, 5 ప్రభాతవార్త:** దేశంలో అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన బోయిన్‌పల్లి మార్కెట్‌ను శుక్రవారం ఉత్తరాఖండ్, ఛతీషుగడ్ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ శిక్షణా కార్యదర్శులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఆర్.ఆనంద్ బాబు గౌడ్, వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్, కార్యదర్శి వెంకన్నలు వెంట ఉండి బోయిన్‌పల్లి మార్కెట్‌లోని విధి విధానాలను, కుల్లిన కూరగాయలతో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్‌ను చూపించి వాటి ప్రయోజనాల గురించి వివరించారు. దీంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

## సిఎం.ఆర్.ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి
### ఎమ్మెల్యే తలసాని యాదవ్

**అడ్డగుట్ట,సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** మెరుగైన వైద్యం కోసం పేద ప్రజలు సిఎం.ఆర్.ఎఫ్.నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన హరికిషన్ కుమార్తె, బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన అభిషేక్‌లకు మెరుగైన వైద్యం కోసం మంజూరైన ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మిపతి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా.కాచం సత్యనారాయణగుప్తా

## స్థానిక సంస్థల్లో వాటా కోసం 9న 'సాధన దీక్ష'

**సైఫాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైశ్యుల ఆత్మగౌరవం-హక్కుల సాధనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా కోసం ఈ నెల 9వ తేదీన ఇందిరాపార్కు వద్ద 'సాధన దీక్ష' చేపడుతున్నామని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణగుప్తా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సాధన దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ సాధన దీక్షలో వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైశ్యుల జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల్లో తగినన్ని సీట్లు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంఘం పేరు చెప్పుకుని కొంత మంది పదవులు అనుభవించి వైశ్య జాతికోసం, పేదల కోసం ఏలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని విమర్శించారు. తమ సంస్థ ఏర ్పడి 8 ఏళ్ళు గడిచిందని, వైశ ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేసిందని వివరించారు. ఇటీవల వైశ్య రణభేరి కార్యక్రమాన్ని పది వేలమందితో నిర్వహించి పది డిమాండ్ల సాధన కోసం కృషి చేయడం జరిగిందని, వైశ్యులలో చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వేదిక కోశాధికారి కండె రాంనరేష్, ట్రస్ట్ సభ్యులు కొత్త రవి, కొత్తూరు వీరేందర్, ప్రవీణ్, రాజుగుప్తా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### 'ధన్వంతరి' ఆస్తులను అమ్మి..
## బాధితులకు న్యాయం చేయాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్‌నేషనల్ అధిక వడ్డీ పేరుతో 1700 మంది సభ్యులను మోసం చేసి, 220 కోట్లు దోచుకున్నదని, ఆ సంస్థ తమ డబ్బులతోనే ఆస్తులను కొనుగోలు చేసిందని, కోర్టు తీర్పు ప్రకారం ఆ ఆస్తులను విక్రయించి బాధితులకు న్యాయం చేయాలని ధన్వంతరి అగ్రీవ్డ్ ఇన్వెస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బాధితులకు అనుకూలంగా నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చిందని, తీర్పు రావడానికి ఎంతో కృషి చేసిన సిసిఎస్ డిసిపి శ్వేతా, ఎసిపి ఆదినారాయణ, సిబ్బందికి అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు అన్నంరాజు నాగరాజు, మాజీ అధ్యక్షుడు అత్రేయ శర్మ తదితరులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆ సంస్థ వల్ల మోసపోయిన 400 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని, 1700 మంది సభ్యులు 220 కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఆ సంస్థ యాజమని కమలాకరశర్మ ఆనేక మాయమాటలు చెప్పారే తప్పా బాధితులకు వడ్డీ, మూలధనం ఇవ్వకుండా నిలువునా ముంచి మోసం చేశారని ఆరోపించారు. సభ్యుల్లో చాలా మంది వృద్ధులు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధితులకు మూల ధనంతోపాటు వడ్డీ కూడా ఇప్పించాలని వారు కోరారు.

## కవిత నిర్ణయాలకు కట్టుబడి ఉంటాం
### జాగృతి యూత్‌వింగ్ నేత ప్రవీణ్ మురిరాజ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాల కల్వకుంట్ల కవితా తీసుకునే నిర్ణయాలకు తాము కట్టుబడి ఉంటామని జాగృతి యూత్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రవీణ్ మురిరాజ్ తెలిపారు. బుధవారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ నేతలు అభిలాష్ గౌడ్, కె.సత్య నారాణలతో కలిసి ఆయన మాట్లాడారు. తమ అధినేత ఏలాంటి ప్రలోభాలు, కుట్ర రాజకీయాలను సహించదని అన్నారు. అధ్య క్షురాలు కల్వకుంట్ల కవితా వేసే ప్రతి అడుగులో తాము ఉంటామన్నారు. ఇన్నేళ్లుగా జాగృతి సంస్థతో తమకు అనుబంధం ఉందని, దానిని కొనసాగిస్తామన్నారు. జాగృతితో తెలంగాణ సమ జాన్ని ఎంతో జాగృతం చేశామని వారు పేర్కొన్నారు. కవితా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము అంతా సైనికుల్లా పని చేస్తామన్నారు.

## ఐపిఎస్ ఇంట్లో డైమండ్ ఉంగరం చోరి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ఒక మహిళా ఐపీఎస్ ఇంట్లో డైమండ్ ఉంగరం చోరికి గురైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10లోని ప్లజెంట్ వ్యాలీ క్వార్టర్ నంబరు 6లో ఐపీఎస్ రెమా రాజేశ్వరీ నివసిస్తున్నారు. గతంలో ఆమె బేగంపేట కుందన్‌బాగ్‌లోని కె బ్లాక్‌లో నివసించే సమయంలో 2.48 గ్రాముల డైమండ్ రింగ్‌ను సోమాజీగూడలోని మల్బార్ గోల్డ్‌లో ఈ ఏడాది జనవరిలో ఖరీదు చేసింది. తన గదిలో పెట్టిన ఈ డైమండ్ ఉంగరం గురువారం కనిపించలేదు. గతంలో ఇంట్లో పనిచేసిన నలుగురు పనిమనుషులపై ఆమె అనుమానం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు నెలల క్రితం ఉంగరాన్ని పెట్టుకున్నానని, గదిలో భద్రంగా పెట్టిన ఉంగరం కనిపించకపోవడంతో పనిమనుషులు ఈ ఉంగరం మాయం చేసి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెమా రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తెలంగాణ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేసన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన గువ్వల పవన్‌కుమార్, కార్యదర్శి తాళ్లపల్లి మహేష్ తదితరులు

## టిఎస్ఈఏఈఏ నేతగా పవన్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, మరియు విద్యుత్ పంపిణి సంస్థలైన టిజిఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్‌లో పనిచేస్తున్న 2500 మంది సభ్యులు గావున్న తెలంగాణ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికలు (టిఎస్ఈఏఈఏ ) తెలంగాణ వ్యాప్తంగా 34 బ్రాంచిలలో జరగగా శుక్రవారం ఫలితాలు వెలువడ్డాయి. ఈఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా గువ్వల పవన్‌కుమార్ (ఏఈ ట్రాన్స్‌కో) కార్యదర్శిగా తాళ్లపల్లి మహేష్ (ఏఈ కెటిపిఎస్)లతోపాటు కార్యనిర్వాహక అధ్యక్షులుగా కె.కుమారస్వామి (ఏఈట్రాన్స్‌కో) అడిషనల్ జనరల్ సెక్రటరీగా కె.రామకృష్ణ (టిజిఎన్‌పిడిసిఎల్)లు ఎన్నికయ్యారు. కాగా ఈఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ రవికుమార్ వ్యవహరించారు. మొత్తం 87.2 శాతం ఓటింగ్ నమోదు జరగటం విశేషం.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని ఆయన బోదనలను అనుసరిస్తూ ముస్లిం సోదర సోదరీ మణులు సుఖశాంతులతో జీవించాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

**ఎర్రగడ్డలో..**

ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి షరీఫ్ కురేసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తె దిశిరా మాగంటిలు పాల్గొన్నారు.

## బాలాపూర్ వినాయకుడికి కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి పూజలు



బాలాపూర్ వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రసిద్ధ బాలాపూర్ గణనాధుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ బాలాపూర్ గణనాధుడికి దేశ వ్యాప్తంగా పేరుందన్నారు. గణనాధుడి దర్శనంతో అన్ని విఘ్నాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కృషి



దివంగత సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

**సైదాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దివంగత సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశారని పలువురు వక్తలు అన్నారు. సింగిరెడ్డి జయంతి సందర్భంగా సైదాబాద్ మెయిన్ రోడ్డుపై ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత, సంగీత, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మణికంఠ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**నేరెడ్ మెట్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**
మణికంఠ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కాలనీ వాసుల సకలానందభరితంగా పాల్గొని చేసిన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేయడం జరిగింది అని మణికంఠ అసోసియేషన్ పేర్కొన్నది. ఈ బహుమతుల సమస్త వ్యయాన్ని కాలనీకి చెందిన దాతృత్వమూర్తులు రణం చందన శ్రీనివాస్ గౌడ్ దంపతులు భరించి విజేతలకు స్వయంగా బహుకరించారు. వారి ఈ వినూత్న సేవాభావాన్ని కాలనీ నివాసులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ – గౌడ్ దంపతుల స్ఫూర్తిదాయక సహకారం వల్ల ఉత్సవాలు మరింత వైభవంగా మారాయని పేర్కొన్నారు. గణనాథుడు వారికి, వారి కుటుంబానికి చల్లని దృష్టి ప్రసాదించి అష్ట ఐశ్వర్యాలు కురిపించాలని కోరుకున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గణేష్ ఉత్సవాలు



గడ్డి అన్నారంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి, నిర్వాహకులు మడిగేల లక్ష్మారెడ్డి తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**
గణేష్ ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా నిలుస్తాయని బిజెపి కిసాన్ మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు మడిగేల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ముసారాంబాగ్ గడ్డి అన్నారం లో మాడిగేల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డితో కలిసి వారు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున గణేష్ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలు సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

### ప్రగతి డిగ్రీ కళాశాల డైరెక్టర్ మంజూ రెడ్డి



దిల్ షుక్ నగర్ ప్రగతి డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మంజూ రెడ్డి తదితరులు

**మలక్ పేట , సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**
పండుగలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని దిల్ షుక్ నగర్ ప్రగతి డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మంజు రెడ్డి పేర్కన్నారు. దిల్ షుక్ నగర్ లోని ప్రగతి డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి విద్యార్థులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ, తాళాలు డప్పు, వాయిద్యాల నడుమ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా మంజు రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను కళాశాలలో నిర్వహించడంతో విద్యార్థులకు పండుగలు వాటి విశిష్టత, ప్రాధాన్యత గురించి అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాల గురించి వివరిస్తున్నామని తెలియజేశారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ప్రతిరోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్గూడ నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సఫిల్గూడ నిమజ్జన ఘాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలు పెద్ద సంఖ్యలో నిమజ్జనానికి వచ్చే నేపథ్యంలో అవసరమైన సదుపాయాలను అధికారులు కల్పించాలంటూ మైనంపల్లి హనుమంతరావు సూచించారు. సౌకర్యాలు, భద్రతా చర్యలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, ఈ.ఈ. లక్ష్మణ్, ఎ ఎమ్ హెచ్ ఓ మంజుల, నాయకులు ఎస్.ఆర్. ప్రసాద్, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, యూసిబ్ భాయ్, సంతోష్, రాందాస్ ముదిరాజ్, వెంకటేశ్వరరావు, గ్యార



ప్రవీణ్, రఘు యాదవ్, సందీప్ గౌడ్, కన్నా, బాల్‌రాజ్ యాదవ్, అగమయ్య, ప్రభా, అర్వరాజు పాల్గొన్నారు.

## లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి : చిలుక నరసింహారెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని టిఎన్‌జిఓఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవికాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త ఆధ్వర్యంలో మహాగణపతి 38వ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 8వ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన చిలుక నరసింహా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి కళాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవికాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్యగుప్త, అష్టలక్ష్మీ దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ మాద్యం సుధాకర్‌గుప్తా, చిలుక ఉపేందర్‌రెడ్డి, బంధం దామోదర్‌గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్ బచ్చు ప్రభాకర్, కోకన్వీనర్ వెంపటి కృష్ణమోహన్,



నరసింహారెడ్డికి గణపతి ఫోటో అందజేస్తున్న నిర్వాహకులు

గౌరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్‌గుప్త, అరుణ్‌కుమార్, వనమా సుదర్శన్, గ్రంథి రమేష్, మాలే అనిల్, తమన్నా శ్రీధర్, భరద్వాజ్, దండు రాజు, లగిశెట్టి వినోద్‌కుమార్, గౌరీశంకర్, సత్యనారాయణ, శుభకర్, కృష్ణమూర్తి, రామస్వామి, మేఘమాల, భ్రమరాంబ, గోలి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ, నిర్మల సీతారామన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**తుర్కయంజాల్ సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ వారి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్ బిజెపి నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై జిఎస్టీ భారాన్ని తగ్గించిన సందర్భంగా పాలాభిషేకం, చేయడం జరిగింది. పేద ప్రజలకు, మహిళలకు, యువతకు మరియు దేశంలోని అనేక వర్గాల ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దే



శం తో జిఎస్‌టీని తగ్గించి భారత దేశ చరిత్రలో అతిపెద్ద పన్ను సంస్కరణలను తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ *, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, నరసింహ గౌడ్, పలుస శ్రవణ్ గౌడ్, మైలారం బాబు, కోలాన్ రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, దాసు, విశాల్, కోసికే నరసింహ,పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీత పూజలు



చిలుకానగర్‌లో వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ, అన్నపూర్ణ కాలనీలో తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ గణేష్ నగర్, బీరప్ప గడ్డ, ఆనంద్ నగర్,వెంకటేశ్వర కాలనీలోని, చిలుకానగర్ గుట్ట తదితర ప్రాంతాల్లోని గణనాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి, కొక్కొండ జగన్, ఎం.శ్రీనివాస్ యాదవ్, మహమూద్, బాలు, బింగి శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన నవారు మల్లారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, 24వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి అల్మాస్‌గూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీగౌడ్, ఉపాధ్యాయులు మోహన్‌నాయక్, మల్లికార్జున్, కృష్ణమూర్తి, అంజయయ, శ్రీనివాసరావు, రవీందర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, శిరీష, పద్మారాణి, మల్లిక, ప్రియాంక, యాదయ్య, భాస్కర్, గణేష్ నాయక్, కృష్ణ, మాత్రు తదితరులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల సేవలు గొప్పవని అన్నారు.



బాలాపూర్ మండలంలోని మీర్‌పేట్ మేడిబౌలిలోనున్న ప్రముఖ టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీల సర్వేపల్లి జయంతికి హాజరై నివాళులర్పించిన తీగల కృష్ణారెడ్డి

## వినాయక మండపాల వద్ద కాంగ్రెస్ ఇంచార్జీ పరమేశ్వర్‌రెడ్డి పూజలు



ఉప్పల్‌లో వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :**
ఉప్పల్‌లో వినాయక మండపాల వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో మండపాలను సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం. పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ సర్కిల్ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఉప్పల్ డివిజన్‌లోని పలు మండపాలను సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సవ కమిటి నేతలు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేషునికి సామల ప్రవీణ్‌రెడ్డి పూజలు



బాలాపూర్ గణేషునికి పూజలు చేసిన యుఎస్ఎలో పూర్వ సీనియర్ సైంటిస్టు డాక్టర్ సామల ప్రవీణ్‌రెడ్డికి లడ్డూ ప్రసాదాన్ని అందజేసున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో విశేష ప్రాచుర్యం పొందిన బాలాపూర్ గణనాథుడిని అమెరికాలో ప్రవాస తెలంగాణీయుడైన అక్కడి పూర్వ సీనియర్ సైంటిస్టు డాక్టర్ సామల ప్రవీణ్‌రెడ్డి దర్శించుకున్నారు. తన స్వగ్రామంలో నేత్ర పర్వంగా శోభాయమానంగా జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలకు హాజరైన ఆయన స్వర్ణగిరి బాలాపూర్ గణేష్ మండపాన్ని సందర్శించారు. అనంతరం ఆయన లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం డాక్టర్ సామల ప్రవీణ్‌రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సభ్యుడు అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు శాలువాతో సన్మానించి మినీ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో తన స్వగ్రామం బాలాపూర్ పేరు ప్రఖ్యాతలు సంపాదించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రవీణ్‌రెడ్డితో పాటు ప్రముఖ రెడ్డి బ్యాటరీస్ అధినేత అత్తాపురం శ్రీశైలంరెడ్డి కూడా బాలాపూర్ గణేషునికి పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో టేకుల శశిధర్‌రెడ్డి, శివ, సిద్దుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానమనే వెలుతురు నింపే ఉపాధ్యాయులు : యశ్పాల్‌గౌడ్



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న యశ్పాల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** గురువు అంటే అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుతురును నింపేవాడే గురువని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి జనరల్ సెక్రెటరీ బోల్గం యశ్పాల్‌గౌడ్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లోని ప్రభుత్వ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో బోల్గం యశ్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి అని పాఠ్యపుస్తకాలతో పాటు సమాజాన్ని అభ్యాసం చేస్తూ పాఠ్య పుస్తకముతో చదివిన జ్ఞానాన్ని అనుసంధానం చేసుకుంటూ పాఠాలు బోధించి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తారని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌లాగా ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఉపాధ్యాయులు బోధించిన బోధన భారతదేశ భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఈ దేశాన్ని పాలించే విధంగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.ఆంజనేయులు, కే.సునీత, జి.అరుణ జ్యోతి, పి.సంధ్య, బి.అంజనాదేవి, టీ.శైలజ, రిటైర్డ్ టీచర్ బి.శోభారాణి, వందన, టీ.శైలజ, బిజెపి యువ మోర్చా నాయకులు కిరణ్ కుమార్, సంప్రీతి, చక్రి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడికి కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి పూజలు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లోని జయనగర్ కాలనీ, సైదాబాద్ బస్తీ, శంకేశ్వర్ బజార్, బ్యాంక్ కాలనీ, వెంకటాద్రినగర్, పూసలబస్తీలలోని గణనాధుడి మండపాలను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాలలో కొరుదు భూమే శ్వర్, శ్రీధర్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## హనుమాన్‌నగర్ అసోసియేషన్ లడ్డు రూ.2.50 లక్షలు



అఖిల్‌రెడ్డి, యశ్వంత్‌గౌడ్‌లకు లడ్డు అందజేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**
చైతన్యపురి డివిజన్‌హనుమాన్ నగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డు వేలం పాటలో రూ.2.50లక్షలకు ఎల్‌బీనగరకు చెందిన అవిస కన్స్ట్రక్షన్ అధినేతలు నెల్లికొండి అఖిల్‌రెడ్డి, పల్లె యశ్వంత్‌గౌడ్‌లు దక్కించుకొన్నారు. నవరాత్రి పూజలు అందుకున్న స్వామివారి మెడలోని కండువా కర్నూల్‌కు చెందిన యాదాటి మోహన్ రూ.38వేలకు దక్కించుకున్నారు.గత 17 సంవత్సరాలుగా గణపతి మండపం నిరంతరాయంగా నెలకొల్పుతూ, స్వామివారికి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, నవరాత్రులు జరుపుకొని ఎంతో పవిత్రమైన గణేష్ మహారాజ్ లడ్డును దక్కించుకోవడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం భారీ ఊరేగింపుతో గణనాథుని నిమజ్జనానికి తరలించారు.

## నేడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా ప్రసాద వితరణ

**వనస్థలిపురం.సెప్టెంబర్.5.ప్రభాతవార్త**
గణేష్ నిమజ్జనం సందర్భంగా వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణేష్ టెంపుల్ చౌరస్తా వద్ద శనివారం మహా ప్రసాద వితరణ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం వనస్థలిపురం అధ్యక్షుడు తడకమల్ల విజయ్ కుమార్,నంబూరి శ్రీనివాస్,భువనగిరి శ్రీనివాస్, భాస్కర్,సాయి మోహన్,శ్రీరంగం శ్రీనివాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా సంగీత కచేరి,జానపద గేయాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.భక్తులు అధిక సంఖ్యలో గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని మహా ప్రసాదం కిట్లను స్వీకరించాలని వారు కోరారు.

## వినాయక మండపంలో మైనంపల్లి పూజలు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 5,ప్రభాతవార్త**
మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో గజానన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజ్ కుమార్,సాయి వంశీ, మోహన్ కుమార్,నితిన్, ప్రవీణ్ సింగ్,తేజ, వైభవ్, నాయకులు కన్నా,రాందాస్ సంతోష్ ముదిరాజ్,వినోద్ యాదవ్,వెంకటేశ్వర రావు, రఘు యాదవ్, సందీప్ గౌడ్,అమర్,శింబు, తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యాన్ని ప్రతీక గణేష్ ఉత్సవాలు : సురేందర్‌రెడ్డి



గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, సండడి సురేందర్ రెడ్డి, ఎస్సై సంజీవరెడ్డి, నాయకులు అనుముల భరత్ కుమార్, దినేష్ తదితరులు

**మలక్ పేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**
గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని భాగ్యనగర్ జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ బిజెపి నాయకులు సండడి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. సలీం నగర్‌లో సండడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ ముఖ్య అతిథిగా హాజరై వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవరెడ్డి, బిజెవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు అనుముల భరత్ కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షులు కొప్పుల దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌టీ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** నాచారం వీఎస్టీ కాలనీలో డ్రైనేజీ సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు డ్రైనేజీలో పేరుకు పోయిన మట్టిని తీయడం లేదని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు ఫిర్యాదు చేశారు. అదేవిదంగా స్థానిక ప్రజలు రేణుక ఎల్లమ్మ గుడి ముందు వీధి, పక్క వీధిలలో తొందరగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. డ్రైనేజీ పైపులైన్‌ను తొందరలోనే ప్రారంభిస్తామని అలాగే సిమెంటు రోడ్లు కూడా ఇదివరకే మంజూరైయ్యాయని వాటిని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు స్థానికులకు కార్పొరేటర్ తెలిపారు. తిరిగి కొత్త బడ్జెట్ వేయడం జరిగిందని తొందర్లోనే మరి కొన్ని ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్, కాలనీవాసులు జాన్ వెస్లీ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, బారస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

## గణనాధుడిని దర్శించుకున్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి



గణనాధుడిని దర్శించుకుంటున్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి

**తార్నాక, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గణేష్ పూజ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కొట్టం వినోద భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, బిజెపి రాష్ట్ర నాయకురాలు బండా కార్తిక రెడ్డి హాజరై గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండ శివారెడ్డి,చావ రమాప్రసాద్, హయం ప్రసాద్ రెడ్డి, అనూష, అనిత, వీరన్న, రాజకుమార్, కృష్ణ గౌడ్, చిన్ని, కృష్ణ, ఎట్ల శ్రీనివాస్, అర్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండపాల వద్ద ఎంపి ఈటల రాజేందర్ పూజలు



ఉప్పల్ భగాయత్‌లో వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎంపి ఈటల రాజేందర్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ శుక్రవారం పూజలు నిర్వహించారు. గత పది రోజులుగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా జరుగుతున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, హెచ్ఎండిఏ మాజీ కమిషనర్ చిరంజీవులు, నాంపల్లి కోర్టు సెషన్ జడ్జ్ సాయి భూపతి, ఉప్పల్ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ప్రతిమా సోహ, డిఈ సుబ్బారావు, ఏడిఈ దశరథ్, ఏఈ కిరణ్ తదితరులు సందర్శించి పూజలు చేశారు. అదేవిధంగా విద్యుత్ శాఖలు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఓల్డ్ మలక్ పేట్ లో శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్, పిటి శంకర్ ముదిరాజ్ తదితరులు